క్లుప్తంగా

అయోధ్య అక్షింతల ఊరేగింపు



అక్షింతలు తీసుకెళ్తున్న భక్తులు, అయ్యప్ప మాలధారులు

తలుపుల: అయోధ్య రామాలయం నుంచి అక్షింతలను సోమవారం ఆర్‌ఎస్‌ఎస్ వారు మండలానికి తీసుకొచ్చారు. రామ భక్తులు, అయ్యప్ప మాలధారులు జై శ్రీరాం అంటూ నినాదాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఓబీఆర్ రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, టి. రెడ్డివారిపల్లి రామాలయంలో ఉంచారు. మండలంలోని గ్రామాల వారు బియ్యం తీసుకొచ్చి అక్షింతలను కలుపుకొని ఇంటింటికీ పంచాలని ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు సూచించారు. పంట పొలాలు, ఇళ్లపై చల్లుకోవాలని కోరారు.

కనుల పండువగా లక్ష బిల్వార్చన



పూలు, బిల్వ పత్రాలను అందజేస్తున్న కోటి బాబు దంపతులు

బత్తలపల్లి: బత్తలపల్లిలోని లలితా త్రిపుర సుందరీ సమేత ఓంకారేశ్వరస్వామి ఆలయంలో సోమవారం లక్ష బిల్వార్చన కార్యక్రమం కనుల పండువగా నిర్వహించారు. ఆలయ శాశ్వత ధర్మకర్త, ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, జెడ్పీటీసీ కోటి సుధ దంపతులు తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూలవిరాట్‌కు ప్రధాన అర్చకులు కేశవస్వామి అర్చన చేశారు. లక్ష బిల్వార్చన చూసి భక్తులు తన్మయత్వం చెందారు. అనంతరం ఆకాశ దీపం వెలిగించారు. పలువురు మహిళలు ఆలయం వద్ద కార్తీక దీపాలు వెలిగించారు.

యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులుగా ఎన్నిక



శివప్రసాద్



లక్ష్మీనారాయణ

పుట్టపర్తి: యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులుగా పుట్టపర్తికి చెందిన కందుకూరి శివప్రసాద్, లక్ష్మీనారాయణ ఎన్నికయ్యారు. సోమవారం హిందూపురంలో జిల్లా అధ్యక్షుడు జయచంద్ర, ప్రధానకార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో తమను ఎన్నుకున్నట్లు శివప్రసాద్ తెలిపారు. టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

గ్రామీణ విద్యార్థులకు తోడ్పాటు



సైకిళ్లతో విద్యార్థినులు

ఎన్‌పీకుంట: గ్రామీణ ప్రాంత విద్యార్థుల చదువుకు ఆర్డీటీ సంస్థ తోడ్పాటు అందిస్తోందని గాండ్లపెంట ఏరియా ఆర్డీటీ ఏటీఎల్ క్రిష్ణ పేర్కొన్నారు. టీ.ఎస్.పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 9వ తరగతి చదివే 57 మంది విద్యార్థులకు ఆర్డీటీ సంస్థ తరఫున పార్టనర్ రిలేషన్ షిప్ డైరెక్టర్ సీబ, సుజాత ఆధ్వర్యంలో సైకిళ్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో బస్సు సౌకర్యం లేక పాఠశాలకు రావడానికి ఇబ్బంది పడే విద్యార్థులను గుర్తించి సైకిళ్లు అందించామన్నారు. కార్యక్రమంలో స్పెయిన్ దాతలు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీక్రిష్ణ, ఎస్టీఎల్ రామ్‌ప్రతాప్‌రెడ్డి, సీఓ నారాయణ, గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

కులగణన పక్కాగా చేపట్టాలి

తనకల్లు: కుల గణనను పక్కాగా చేపట్టాలని ప్రత్యేకాధికారి సూర్యనారాయణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ నెల 9 నుంచి కులగణన చేపట్టాలన్నారు. ఎంపీడీఓ పూల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడ: మండలంలో కుల గణనపై మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో సదస్సు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కొండన్న తెలిపారు. ప్రజాప్రతినిధులు, కుల సంఘాలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

బత్తలపల్లి: సమగ్ర కులగణనకు కుల సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు సూచనలు, సలహాలు అందజేయాలని ఎంపీడీఓ సాయిమనోహర్ సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 6న బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ, తహసీల్దార్ నేతృత్వంలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

కదిరి టౌన్: కులగణన సర్వేపై మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో మంగళవారం సాయంత్రం 4 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ శ్రీహరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగనన్నదే



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి



ధర్మవరంలో అభివృద్ధి పనుల బ్యానర్ ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు



నల్లమాడ మండలం రెడ్డిపల్లిలో..

ఎన్‌పీకుంట: దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ వంద శాతం నెరవేర్చి చరిత్ర సృష్టించారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. సోమవారం బలిజపల్లి సచివాలయం పరిధిలోని పెడబల్లి పంచాయతీలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల బోర్డును నాయకులతో కలిసి ఆవిష్కరించారు. రూ.16.95 కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేయగా రూ.6.12 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, సచివాలయం పరిధిలో మొత్తం రూ.23.07 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందని వివరించారు. టీడీపీ అధినేత చంద్రబాబు తప్పుడు హామీలతో ప్రజలకు దగ్గరయ్యేందుకు కుయుక్తులు పన్నుతాడని, ప్రజలు మోసపోకూడదని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈటెరాము, మండల కన్వీనర్, ఎంపీటీసీ కొత్తరంగారెడ్డి, ఎంపీటీసీలు సరస్వతమ్మ, తిమ్మారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శీలం వెంకటరమణారెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్లు ఓబుళరెడ్డి, బయారెడ్డి, ఉపసర్పంచులు రామక్రిష్ణ, సామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, నారాయణస్వామి, మహేశ్వరరెడ్డి, తిరుమలనాయుడు, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్: కదిరి రూరల్ మండలంలోని మొటుకుపల్లి సచివాలయ పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ తోట అమర్‌నాథ్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ రాఘవ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే సంక్షేమ పాలన

పుట్టపర్తి: రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందాలంటే సీఎంగా మళ్లీ జగనే రావాలని ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. సర్పంచ్ రమణయ్య, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి తదితరులతో కలిసి సోమవారం ఆయన బుక్కపట్నం మండలం సిద్దరాంపురంలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. సిద్దరాంపురం పంచాయతీ పరిధిలో రూ.47.80 కోట్ల లబ్ధి ప్రజలకు చేకూరిందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ ఇందిరబాల, సీనియర్ నాయకుడు వెంకటరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు మాధవరెడ్డి, మనోహర్‌రెడ్డి, చెన్నుడు, మాజీ ఎంపీటీసీ మల్లేశ్, యూత్ అధ్యక్షుడు బ్రహ్మానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే అభివృద్ధి

నల్లచెరువు: మండల పరిధిలోని ఓరువాయి సచివాలయంలో పార్టీ కన్వీనర్ బట్టీ హైదర్‌వలి ఆధ్వర్యంలో సోమవారం 'రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలో ప్రభుత్వం వెచ్చించిన నిధులు రూ.22.51 కోట్లకు సంబంధించిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కన్వీనర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో ప్రజలు అభివృద్ధి చెందారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామలక్ష్మమ్మ, ఎంపీడీఓ శకుంతల, సర్పంచ్ గంగాదేవి సీనియర్ నాయకుడు నరసింహారెడ్డి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్,అక్బర్, ఆనంద్‌రెడ్డి, భాస్కర్ నాయుడు, రంగారెడ్డి, సుబ్బిరెడ్డి, శంకర్, రెడ్డెప్పరెడ్డి, మౌళాలి, మైనార్టీ నాయకుడు మహమ్మద్‌రఫీ, తదితరులున్నారు.

ఇంటింటా సంక్షేమం

బత్తలపల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందాయని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ అన్నారు. సోమవారం మండలంలోని మాల్యవంతంలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమాన్ని వైస్ ఎంపీపీ సాకే పార్వతి అధ్యక్షతన నిర్వహించారు. మాల్యవంతం పంచాయతీలో డీబీటీ కింద రూ.28,33,99,885, నాన్ డీబీటీ కింద రూ.4,77,82,592 మొత్తం రూ.33,11,82,477 ప్రజలకు వలంటీర్ల ద్వారా అందజేశారన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ దివాకర్, కార్యదర్శి గంగరత్నమ్మ, వైస్ ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయల మండల కన్వీనర్ రాంభూపాల్ రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, శింగమనేని సూర్యనారాయణ, బోయ పాటి సూరీ తదితరులు పాల్గొన్నారు.

జేకేపల్లిలో..

ముదిగుబ్బ: జేకేపల్లిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ పథకాలను వివరిస్తూ ప్రజల మద్దతు కోరారు.

జగనే మళ్లీ సీఎం కావాలి

ధర్మవరం: ప్రతి కుటుంబం ఆర్థికంగా బలపడాలంటే జగనే ఆంధ్రప్రదేశ్‌కు మరోసారి ముఖ్యమంత్రి కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, వార్డు సచివాలయాల కన్వీనర్ మాసపల్లి సాయి కుమార్ తెలిపారు. పట్టణంలోని 9వ వార్డు సచివాలయం వద్ద సోమవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వారితో పాటు వైస్ చైర్మన్ చాంద్‌బాషా, సచివాలయాల కన్వీనర్ మాసపల్లి సాయికుమార్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు నీలూరి ప్రకాష్, కౌన్సిలర్ యల్లయ్య, వార్డు ఇన్‌చార్జ్‌లు చెలిమి పెద్దన్న, కత్తె పెద్దన్నలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నా ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. అనంతరం వార్డులో చేసిన అభివృద్ధి పనుల బ్యానర్ విడుదల చేశారు. వైఎస్సార్‌సీపీ పార్టీ జెండాను ఎగురవేసి ఇంటింటా తిరుగుతూ ప్రజలకు జగన్ పాలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ సీవీ నారాయణరెడ్డి, మండల ఇన్‌చార్జ్ ఇందుకూరు నారాయణరెడ్డి, సర్పంచ్ లక్ష్మిదేవి, ఎంపీటీసీ తనూష, సచివాలయాల కన్వీనర్ భాస్కర్, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, రామిరెడ్డి, పరందామరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిపల్లిలో..

నల్లమాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమని వక్తలు పేర్కొన్నారు. రెడ్డిపల్లి గ్రామ సచివాలయం పరిధిలో సోమవారం 'వై ఏపీ నీడ్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ డుంగావత్ సునీతాబాయి, వైస్ ఎంపీపీ, మండల కన్వీనర్ కే. సూర్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ కిట్లు పంపిణీ చేశారు. సహకార సంఘం మాజీ అధ్యక్షులు రాజారెడ్డి, ఉప సర్పంచ్ గంగిరెడ్డి, నాయకులు యర్రసూరి, లక్ష్మినారాయణ, బాబావలీ, షరీఫ్, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని పోతుకుంట గ్రామంలో సోమవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగవేణి, మండల జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ నులక రామయ్య, వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, మండల అధికారి చాంద్‌బాషా, నాయకులు అంగజాల రాజు, ఆదినారాయణరెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే సమగ్రాభివృద్ధి

తాడిమర్రి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమని సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు పొరాళ్ల విజయభాస్కర్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ మల్లప్పగారి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పిన్నదరి గ్రామంలో సోమవారం వారు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆదెప్ప, ఎంపీటీసీ చంద్రబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు మహేశ్వర్, బాలకృష్ణారెడ్డి, శీనప్ప, డీలర్ రామిరెడ్డి, ఆనందరెడ్డి, సదానంద తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా పాలన

ఓడీచెరువు: పార్టీలకు అతీతంగా మేలు జరిగి ఉంటేనే ఆదరించాలని మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని సున్నంపల్లి పంచాయతీ సచివాలయంలో సోమవారం 'రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి అశ్వర్థరెడ్డి, మండల యూత్ కన్వీనర్ హరినాథరెడ్డి, ఎంపీటీసీ గంగులప్ప, సీనియర్ నాయకులు రఘునాథరెడ్డి, మనోహర్ రెడ్డి, ఆదినారాయణ, వేణు, బాబాఫక్రుద్దీన్, అంజి, బాబు తదితరులున్నారు.

సీఎం జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలి

తలుపుల: సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మండలంలోని పెద్దన్నవారిపల్లి గ్రామ సచివాలయంలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, కన్వీనర్ పయాజ్ అహమ్మద్ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరించి, పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రఫినాయక్, గ్రామ కన్వీనర్లు గంగిరెడ్డి, గ్రస్కర్‌రెడ్డి, మర్రిరామయ్య తదితరులు పాల్గొన్నారు.



తాడిమర్రి మండలం దాడితోటలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తున్న నాయకులు



బత్తలపల్లి మండలం మాల్యవంతంలో పథకాలపై అవగాహన కల్పిస్తున్న నాయకులు



బుక్కపట్నం మండలం సిద్దరాంపురంలో ప్రచారం నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



తలుపుల మండలం పెద్దన్నవారిపల్లిలో పార్టీ జెండా ఆవిష్కరించిన నాయకులు



నల్లచెరువు మండలం ఓరువాయిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

వైఎస్సార్ సీపీ జెండా మరోసారి ఎగరేద్దాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

నల్లమాడ: వచ్చే ఎన్నికల్లో పుట్టపర్తి నియోజకవర్గంలో భారీ మెజార్టీ సాధించి రెండోసారి వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేద్దామని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ధీమా పిలుపునిచ్చారు. చారుపల్లి, యర్రవంకపల్లి, వేళ్లమద్ది, కొండకింద తండా గ్రామ పంచాయతీ కార్యకర్తలతో సోమవారం ఎమ్మెల్యే వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులు ఐకమత్యంతో ముందుకు సాగాలని సూచించారు. 2014 ఎన్నికల తరువాత కష్టాల్లో ఉన్న పార్టీని, కార్యకర్తలను నట్టేట ముంచి వెళ్లిన నాయకులు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతిపక్ష పార్టీ నాయకులతో కుమ్మక్కై తామున్నామంటూ మళ్లీ వస్తున్నారని, అలాంటి వారిని నమ్మవద్దని ఎమ్మెల్యే హితవు పలికారు. చంద్రబాబు ఈసారి మళ్లీ కమ్మలు పెడతాం, కడియాలు పెడతాం అంటూ అమలుకు సాధ్యంకాని హామీలు గుప్పిస్తున్నారని, బాబు మాటలు నమ్మితే కుక్క తోక పట్టుకొని గోదారి ఈదినట్లే ఉంటుందని ఎద్దేవా చేశారు. టీడీపీ అధికారంలో ఉండి పుట్టపర్తి ఎమ్మెల్యేగా పల్లె రఘునాథరెడ్డి ఉండివుంటే హిందూపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు అయ్యేదన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు, మండల పార్టీ పరిశీలకులు బీఆర్ కేశప్ప, మండల కన్వీనర్ కే. సూర్యనారాయణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ప్రమీలమ్మ, రజనీకాంత్‌రెడ్డి, బొజ్జేనాయక్, పార్వతీబాయి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, చారుపల్లి మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, నాయకులు అశ్వర్థనారాయణ, ఎంసీ బయపరెడ్డి, ఎండీ జయరామిరెడ్డి, టీడీ విజయభాస్కర్‌రెడ్డి, మంగేనాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసులు, సీతారాం, హరి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కదిరి టౌన్: కార్తీక మాసం సందర్భంగా సోమవారం పట్టణంలోని ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి, శివాలయం, సైదాపురం ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సైదాపురం ఆంజనేయస్వామి ఆలయంలో ఒకరికొకరు చేతులకు నోముల దారాలు కట్టుకున్నారు.

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని హరిహర దేవాలయంలో సోమవారం స్వామి వారు త్రయంబకేశ్వర అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారిని పూజారి రఘునాథశాస్త్రి ఆధ్వర్యంలో వెండి వస్తువులు, పలు రకాల పుష్పాలతో అలంకరించి విశేష పూజలు చేశారు.

నల్లచెరువు: మార్కండేయ శివాలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారిని అలంకరించి రుద్రాభిషేకాలు, కుంకుమార్చనలు, కార్తీక దీపోత్సవం చేపట్టారు. స్వామిని దర్శించుకుని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. పాలపాటిదిన్నె ఆలయ కమిటీ చైర్మన్ దేవరింటి భాస్కర్‌రెడ్డి దంపతులు అన్నదానం చేశారు.

స్తంభం సరిజేశారు

సాక్షి ఎఫెక్ట్..

బత్తలపల్లి: హైటెన్షన్ విద్యుత్ వైర్లతో కూడిన విద్యుత్ స్తంభం కూలిపోకుండా ట్రాన్స్‌కో అధికారులు స్పందించి సజావుగా ఏర్పాటు చేశారు. సోమవారం 'సాక్షి'లో 'కూలడానికి సిద్ధంగా విద్యుత్ స్తంభం' శీర్షికన కథనం వెలువడడంతో ట్రాన్స్‌కో అధికారులు స్పందించారు. ట్రాన్స్‌కో ఏఈ శివయ్య తన సిబ్బందితో గుమ్మళ్లకుంట గ్రామానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. జాతీయ రహదారి పక్కనే స్తంభం ఒరిగి ఉండడంతో ప్రమాదం జరగకుండా స్తంభాన్ని సిబ్బంది సరిచేశారు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

బాధ్యతల స్వీకరణ

ధర్మవరం అర్బన్: ధర్మవరం ఆర్టీసీ డిపో మేనేజర్‌గా సత్యనారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తాడిపత్రిలో మెకానికల్ ఫోర్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తూ పదోన్నతిపై ధర్మవరం డిపోకు వచ్చారు. ధర్మవరం డీఎంగా ఉన్న మోతిలాల్ నాయక్ అనంతపురం జిల్లా కార్గో సర్వీస్‌కు ఇన్‌చార్జ్‌గా బదిలీ అయ్యారు. డీఎం సత్యనారాయణను ధర్మవరం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కేబీ నాగార్జునరెడ్డి, కార్యదర్శి ముస్తఫా, టీఐ-3 జీపీరెడ్డి, ఆఫీస్ సూపరింటెండెంట్ ప్రేమ్‌కుమార్, డిపో నాయకులు సుమో శ్రీనివాసులు, జీఎన్‌స్వామి, నరసింహులు, జీఎస్ఎన్ రెడ్డి, తిరుమలేసు, శంకర్ తదితరులు పూలమాలలు, శాలువతో ఘనంగా సన్మానించారు. ఆర్టీసీ అభివృద్ధికి, ప్రయాణికులకు సదుపాయాలు కల్పిస్తూ ఆర్టీసీని లాభాల బాటలో నడిపించేందుకు తన వంతు కృషి చేస్తానని కొత్త డీఎం తెలిపారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్టాపనోత్సవం



స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

ఎన్‌పీకుంట: మండల పరిధిలోని ధనియానిచెరువు పంచాయతీ డి కొత్తపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో సోమవారం సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేశారు. గ్రామస్తులు, భక్తాదుల నడుమ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు. ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ఆలయాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధి కోసం రూ.10,000 విరాళం అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈటెరాము, మండల కన్వీనర్, ఎంపీటీసీ కొత్తరంగారెడ్డి, డి కొత్తపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

• విగ్రహ ప్రతిష్టాపనోత్సవంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసులురెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దివ్యాంగులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

ఎన్‌పీకుంట: దివ్యాంగులు మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకొని పట్టుదలతో ముందుకు సాగుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. మండల పరిధిలోని రెడ్డివారిపల్లి భవిత కేంద్రంలో సోమవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐఈఆర్‌టీ కళావతీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దివ్యాంగుల ప్రతిభ గుర్తించాలి

ధర్మవరం అర్బన్: దివ్యాంగుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని డీఈఓ మీనాక్షి తెలిపారు. పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురంలో ఉన్న భవిత సెంటర్‌లో సోమవారం దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన దివ్యాంగులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో జిల్లా ఐఈఆర్‌టీ కోఆర్డినేటర్ ఆనంద్‌బాబు, ఎంఈఓలు తదితరులున్నారు.

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

గాండ్లపెంట: భవిత కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవాన్ని ఎంఈఓలు క్రిష్ణానాయక్, శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థులకు వాటర్ బాటిళ్లు, స్వీట్లు పంచిపెట్టారు.

రామగిరి: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎంఆర్సీ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ నారాయణ స్వామి, ఎంఈఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

బత్తలపల్లి: విభిన్న ప్రతిభావంతులను ఆదరించాలని చాముండేశ్వరి, సుధాకర్‌నాయక్ పేర్కొన్నారు. సోమవారం బత్తలపల్లిలోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

రాష్ట్ర కురుబ సంఘం ఉపాధ్యక్షుడిగా రామ్మోహన్



కదిరి టౌన్: రాష్ట్ర కురుబ సంఘం ఉపాధ్యక్షుడిగా కదిరికి చెందిన బొలే రామ్మోహన్ నియమితులయ్యారు. రామ్మోహన్ మాట్లాడుతూ కురుబల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. స్థానికులు నరసింహులు, శివకుమార్, శివన్న ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆత్మవిశ్వాసంతో రాణించాలి

తాడిమర్రి: విభిన్న ప్రతిభావంతులు ఆత్మవిశ్వాసంతో రాణించాలని ఎంపీడీఓ విజయలక్ష్మీ పేర్కొన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని స్థానిక కార్యాలయంలో సోమవారం అన్నే ఫెర్రర్ విభిన్న ప్రతిభావంతుల మండల సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఫాదర్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్టేట్‌బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, ఏపీఓ సంజీవరెడ్డి తదితరులున్నారు.

నల్లచెరువు: మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో ఎంఈఓలు తిరుపాల్ నాయక్, చెన్నకేశవ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. వినికిడి లోపం ఉన్న విద్యార్థి దేవళం వర్ధి దినేష్‌కు ట్యాబ్ అందజేశారు. విద్యార్థులకు ఆటపాటలు, డ్యాన్స్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, పీఈటీ సంధ్య, టీచర్లు నరపింహులు, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

డిమాండ్లు పరిష్కరించాలి

పుట్టపర్తి: తమ డిమాండ్లు పరిష్కరించాలని జిల్లా సమగ్ర సర్వశిక్షలో పని చేస్తున్న ఒప్పంద ఉద్యోగులు కోరారు. సోమవారం కొత్తచెరువులోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏడీలు నాగరాజు, రామకృష్ణను కలిసి సమ్మె నోటీస్ అందించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముకుంద, సభ్యులు నాగరాజు, రామసుబ్బారెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

9 వరకూ మార్పులకు అవకాశం

అమడగూరు: ఓటరు లిస్టులో మార్పులు, చేర్పులకు ఈ నెల 9 వరకూ అవకాశం ఉన్నట్లు తహసీల్దార్ వెంకటరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చివరగా ఈ అవకాశం ఇచ్చిందన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయండి

ధర్మవరం రూరల్: అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి చేయాలని డీఈఓ మీనాక్షి దేవి సూచించారు. సోమవారం మండల పరిధిలోని నాగలూరు గ్రామంలోని పీసీఎంఆర్ కాన్సెప్ట్ స్కూల్‌లో మూడు డివిజన్లకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్ల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పీడీ లక్ష్మీ కుమారి, ఎంఈఓ గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగిన పంటలు

ముదిగుబ్బ: ఈదులపల్లిలో సోమవారం భారీ వర్షం కురిసింది. వేరుశనగ, వరి మళ్లు, కూరగాయ పంటలు నీట మునిగాయి. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సీవీ నారాయణరెడ్డి పరిశీలించారు. నష్టాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట ప్రతాప్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

క్రీడాకారులను గుర్తించండి

అమడగూరు: 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమంలో భాగంగా సోమవారం తుమ్మల పంచాయతీలో అధికారులు, గ్రామ వలంటీర్లు సర్వే చేపట్టారు. ఎంపీడీఓ మునెప్ప, ఈఓఆర్డీ నసీమా సర్వేను పరిశీలించారు. ప్రతి కుటుంబంలో 15 ఏళ్ల పైబడి 60 ఏళ్లకు లోపున్న క్రీడాకారులను గుర్తించాలన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండండి

ధర్మవరం అర్బన్: అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని టూటౌన్ సీఐ అశోక్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని మొదటివార్డు గూడ్స్‌షెడ్ కొట్టాలలో సోమవారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులోని ప్రజలతో సీఐ అశోక్‌కుమార్ సమావేశమయ్యారు. నేరాలకు పాల్పడితే జరిగే పరిణామాలు, పడే జైలు శిక్షలను వివరించారు. సైబర్ క్రైం, దిశా యాప్, బాల్య వివాహాలు తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. వార్డులో ఎవరైనా రౌడీషీటర్లు ఉంటే వారు ఎలాంటి గొడవలు, అల్లర్లకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సమస్యాత్మక పోలింగ్ బూత్‌ల తనిఖీ

ఓడీచెరువు: సమస్యాత్మక పోలింగ్ బూత్‌లను సోమవారం తనిఖీ చేసినట్లు ఎస్ఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు. మామిళ్లకుంట్లపల్లి, కుసుమవారిపల్లి, దబురువారిపల్లి పోలింగ్ బూత్‌లను ఆయన పరిశీలించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని గ్రామస్తులను హెచ్చరించారు. ఏఎస్ఐ కిశోర్ రెడ్డి పాల్గొన్నారు.

యువకుడికి పాము కాటు

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని రామ్‌చరణ్ అనే యువకునికి సోమవారం పాము కాటు వేసింది. నార్పల మండలం జంగంపేటకు చెందిన రామ్‌చరణ్ ధర్మవరం మండల పరిధిలోని గరుడంపల్లి వద్ద విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు చేస్తుండగా పాము కాటు వేసింది. కూలీలు గమనించి ధర్మవరం తీసుకెళ్లారు. మెరుగైన చికిత్స కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించారు.